
గిద్దలూరు: సన్మానం అందుకుంటున్న మాజీ ఎమ్మెల్యే పిడతల


మార్కాపురం జెడ్పీ హైస్కూల్లో జెండా వందనంలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ


దర్శిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్


కంభంలో శాంతి పావురాలు ఎగురవేస్తున్న సీఐ, ఎస్‌ఐ

వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు

గిద్దలూరు రూరల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ డి.సీతారామయ్య ఆధ్వర్యంలో, నగర పంచాయతీ కార్యాయలంలో కమిషనర్ వై.రామక్రిష్ణయ్య, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కడప లక్ష్మి, ఎంపీపీ హేమలత, పోలీసుస్టేషన్‌లో సీఐ దేవప్రభాకర్, ఎస్‌ఐ మహేష్‌ల ఆధ్వర్యంలో, అటవీ శాఖ కార్యాలయంలో డిప్యూటీ డైరెక్టర్ వై.నరసింహారావు ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మూడు రంగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. నరవ కొండపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బీఎస్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. పట్టణంలోని జ్యోతిరావు పూలే పార్కు ఆవరణలో బీసీవై పార్టీ ఆధ్వర్యంలో బీసీ నాయకులు ఓ.వెంకటయ్య, విజయరామరాజుల నిర్వహణలో జైకిసాన్ జై జవాన్ అనే నినాదంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయుల సంఘ కార్యాయలంలో ఆ సంఘ అధ్యక్షుడు జి.రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. సీవీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేరెడ్డి వెంకటేశ్వరరెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, మండలంలోని వెంగళరెడ్డిపల్లె పాఠశాలలోని విద్యార్థులకు స్టడిమెటీరియల్ పంపిణీ చేశారు. మదరసా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించారు. మాజీ సైనికుల సంఘ కార్యాలయ ప్రాంగణంలో మాజీ సైనికులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు పిడత ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అటవీశాఖ ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులకు అవార్డులు

మండలంలోని కె.ఎస్.పల్లె పి.హెచ్.సి వైద్యాధికారి నాయబ్ రసూల్‌కు, వ్యవసాయాధికారి విజయభాస్కర్‌రెడ్డి, గిద్దలూరు పట్టణంలోని వీఆర్‌ఓ వైపీ రంగయ్యలకు స్వాతంత్ర్యపు దినోత్సవం సందర్భంగా మంగళవారం కలెక్టర్ దినేష్‌కుమార్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.

రాచర్ల: మండలంలో స్వాతంత్ర్య దిన సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో, గ్రామ సచివాలయాల్లో మూడు రంగుల జాతీయ జెండాను ఎగరవేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ షేక్ ఖాశింబీ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఎం.దిలీప్‌కుమార్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో గిరిధర్‌శర్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ జి. కృష్ణపావని, అనుమలవీడు బాలుర వసతి గృహంలో వార్డెన్ ఎస్.మురళి, రాచర్ల సచివాలయంలో రాచర్ల సర్పంచ్ సగినాల రాయలమ్మ, మాజీ సైనికుల కార్యాలయంలో మాజీ సైనికుల జిల్లా అధ్యక్షుడు అంకన్న చేతులు మీదుగా జాతీయ జెండాలు ఎగురవేశారు.

బేస్తవారిపేట: మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో మంగళవారం ఘనంగా స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకున్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సాంబశివరావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ డీవీబీ వరకుమార్, మాజీ సైనికుల సంక్షేమ సంఘ కార్యాలయంలో ఆ సంఘ మండల అధ్యక్షుడు బొల్లా బాలిరెడ్డి, జిల్లా నాయకుడు పి.వెంకటరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ మాధవరావు, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ సన్యాసిరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీ బాలికల హైస్కూల్లో మండల జేఏసీ కన్వీనర్ పదో తరగతిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినులకు నగదు ప్రోత్సాహకాలు అందచేశారు. ఏపీజీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను బ్యాంక్ మేనేజర్ రామ్‌కుమార్ అందజేశారు.

కొమరోలు: మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల్లో స్వాతంత్ర్య దిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ కామూరి అమూల్య, జెడ్పీటీసీ సారె వెంకటనాయుడు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని ప్రతి గ్రామ సచివాలయంలో జెండా వందనం చేశారు. **అర్ధవీడు (కంభం):** మండలంలో మంగళవారం స్వాతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ హాజరై జెండా వందనం చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. తహసీల్దార్ ఉమారాణి, ఎంపీపీ వెంకట్రావు, ఎంపీడీఓ జగదీష్ తమ కార్యాలయాల్లో జెండా వందనం చేశారు.

కంభం: స్వాతంత్ర్య దిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సీఐ ఎం.రాజేష్, ఎస్‌ఐ నాగమల్లేశ్వరరావు, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ, ఎంపీడీఓ సయ్యద్ మస్తాన్ వలి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శైలేంద్రనాథ్, ప్రభుత్వ వైద్యశాలలో సూపరింటెండెంట్ డాక్టర్ శివనాయక్, కంభం, కందులాపురం సర్పంచ్‌లు పల్నాటి బోడయ్య, బత్తుల తిరుపాలమ్మ (రజని)లు జాతీయ జెండా ఎగురవేశారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండులో, మాజీ సైనికుల కార్యాలయం, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, సచివాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా జరుపుకున్నారు. అర్బన్ కాలనీలోని మసీదులో ముఫ్తీ యాసీన్ సాహెబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగుర వేశారు. మాజీ సైనికులను సీఐ, ఎస్‌ఐలు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ మాల్యాద్రి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సయ్యద్ జాకీర్ హుస్సేన్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు హుస్సేన్‌బేగ్, పులి శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: మండలంలో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులు, వాణిజ్య కేంద్రాలు, సచివాలయాలతో పాటు మండలంలోని గృహాలపై మువ్వెన్నెల జెండాలు రెప రెపలాడాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్, రెవెన్యూ కార్యాలయంలో డీటీ విజయభాస్కర్, విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు పి.ఆంజనేయులు, మల్లునాయక్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ కోటయ్య, ఆయా పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్ అరుణాబాయి, డి.సుబ్బారెడ్డి, ఏకుల ముసలారెడ్డి జయమ్మ, కె.వెంకటేశ్వరరెడ్డి, ఇవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, పీఆర్ కార్యాలయంలో డీఈఈ సుబ్బారెడ్డి, ప్రభుత్వ వైద్యశాలలో ఐటీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, శాఖ గ్రంథాలయంలో గ్రథపాలకురాలు కె.ఝాన్సీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీవో వైవీ నాగేశ్వరరావు ప్రసాద్, డీఆర్‌డీఏ ఏరియా కోఆర్డినేటర్ కె.లక్ష్మీరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మందుల ఆదిశేషు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కొప్పర్తి ఓబులరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, నాయకులు ఎన్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, ఏపీవోలు నాగేశ్వరరావు, శైలజ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: స్వాతంత్ర్య దిన వేడుకలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి, గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ పొన్న వెంకట లక్ష్మి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ వి.కిరణ్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్‌ఐ సుమన్, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓలు తులసి మల్లికార్జున నాయక్, రాజశేఖరరెడ్డి, ఏఓ కార్యాలయం వద్ద ఏఓ నీరజ పాల్గొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ కార్యాలయం, పశువైద్య, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, జెడ్పీ హైస్కూల్స్, కేజీబీవీ, ఏపీఆర్ స్కూల్, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల వద్ద ఆయా శాఖలకు చెందిన అధికారులు జెండా వందనం చేశారు. ఎంపీడీఓ సాంబశివరావు, ఏపీఓ సుజాత, ఈఓఆర్‌డీ మురళీమోహన్, డీటీ భ్రమరాంబ, ఆర్‌ఐ హరి, జెడ్పీటీసీ జాన్‌పాల్, మండల ఉపాధ్యక్షురాలు రిబకమ్మ, వైఎస్సార్ సీపీ కన్వీనర్ ఎస్.పోలిరెడ్డి, కో కన్వీనర్ యల్లారెడ్డి, పార్టీ నాయకులు కోట సుబ్బారెడ్డి, రంగస్వామి పాల్గొన్నారు. దూపాడులో పారిశుద్య కార్మికులను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఎంపీపీ సుబ్బారెడ్డి, గ్రామ సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ శార పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: స్వాతంత్ర్య సమరవీరుల పోరాట ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని ఎంపీపీ గుమ్మా పద్మజ అన్నారు. స్వాతంత్ర్య దిన వేడుకలు పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని పలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, విద్యా సంస్థల్లో జరిగిన పలు కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వేణుగోపాలరావు, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిత్తూరి హారిక, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అంకమరావు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ జవహర్‌లాల్ నాయక్ జెండా వందన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 39 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ విజయ, పంచాయితీ కార్యదర్శి మోహనరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గుమ్మా యల్లేష్, లాలూనాయక్, పరుచూరి శీతారామయ్య, రమణయ్య, మండల కోఆప్షన్ సభ్యులు పఠాన్ మహెబ్‌ఖాన్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: ఎందరో వీరుల త్యాగ ఫలంతో భారత దేశానికి ఆంగ్లేయుల పాలన నుంచి విముక్తి లభించిందని తహసీల్దార్ దాసు అన్నారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ లాజర్ జెండాను ఎగురవేయగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దాస్ జెండా ఎగురవేయగా రెవిన్యూ సిబ్బందితో పాటు వీఆర్వోలు పాల్గొన్నారు. పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ శ్రీహరి, విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈ కిషోర్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవో శామ్యూల్‌జాన్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లోనూ జెండా ఎగురవేశారు. గాంధీ కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో మాజీ సైనికుడు వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు. ఉపాధ్యక్షుడు వెంకటయ్య, ఎంపీటీసీ రాములు, ఎంఈవ-2 ఇందిర ప్రసాద్, ఈవోఆర్డీ బాలునాయక్, ఏపీఎం వెంకటయ్య, మంత్రి పీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, రెవెన్యూ, మండల పరిషత్, సచివాలయాలు, గ్రంథాలయం, విద్యుత్, విద్యా, వెలుగు, పోలీస్‌స్టేషన్ తదితర కార్యాలయాల్లో స్వాతంత్ర్య దిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుతులు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. ఎంపీపీ బెజవాడ పెద్దగురవయ్య, తహసీల్దార్ ఎంవీ కృష్ణారెడ్డి, ఎంపీడీఓ ఎం.నాసరురెడ్డి, ఎంఈఓ పి.శ్రీనివాసులరెడ్డి, ఏఈ రమేష్, ఎస్‌ఐ పులి రాజేష్, గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి, ఏపీఎం శ్రీనివాసులు, సర్పంచులు, ఎంపీటీసీలు, హెచ్‌ఎంలు, వీఆర్వోలు పాల్గొన్నారు.


రాచర్ల: జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ ఖాశింబీ


త్రిపురాంతకం: మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ..


బేస్తవారిపేట: జెండాను ఆవిష్కరిస్తున్న బాలిరెడ్డి


పెద్దదోర్నాల: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ..


వై.పాలెం: పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ కిరణ్‌గౌడ్


పెద్దారవీడు: బహుమతులు అందిస్తున్న ఎంఈఓ శ్రీనివాసులు


పుల్లలచెరువు: జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ దాస్

మురిసిన మువ్వన్నెల జెండా

దర్శి: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం, మోడల్ స్కూల్‌లో ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ జాతీయ జెండాను ఎగురవేశారు. సీనియర్ సివిల్ జడ్జి జీఎల్‌వీ ప్రసాద్ కోర్టు ప్రాంగణంలో జాతీయ జెండా ఎగురవేశారు. జాతీయ నేతలకు నివాళులర్పించారు. పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై రామకృష్ణ, కృషి విజ్ఞానకేంద్రంలో డాక్టర్ ఎం ఉషా, దర్శి ఎంపీపీ స్కూల్, కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. మోడల్ స్కూలులో విద్యార్థుల ప్రదర్శనలు అలరించాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మోడల్ స్కూలులో విద్యార్థులకు నీటి సౌకర్యం కోసం బోరును ఎమ్మెల్యే ప్రారంభించారు. మోడల్ స్కూల్‌ను తనిఖీ చేసి వారికి కావాల్సిన సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. ఒక్కరోజులోనే పాఠశాలలోపలికి వేసిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించి దాతలు సానికొమ్ము తిరుపతిరెడ్డి, బత్తినేని వెంకటేశ్వర్లు, షేక్ అమీన్‌భాషా, ఎదురు కోటిరెడ్డి, గోపు ఎర్రయ్యలను సత్కరించారు. ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించిన స్వాతంత్ర్యాన్ని మనం అనుభవిస్తున్నామన్నారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు కేసరి రాంభూపాల్ రెడ్డి, సర్పంచ్‌లు రాము, సుబ్బారెడ్డి, ప్రిన్సిపాల్ హసీనాబాను పాల్గొన్నారు.

ముండ్లమూరు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయం, హైస్కూల్ ఆవరణలో ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో మార్కులు సాధించిన వలేటి దీక్షిత, ఎడమకంటి ధనలక్ష్మి, అద్దంకి ఉమామహేశ్వరిలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, తహసీల్దార్ నయీం అహ్మద్, ప్రిన్సిపాల్ పూర్ణచంద్రరావు, ఆవుల సునీత, హెచ్‌ఎం మాదవీలత, ఎస్సై యువీ కృష్ణయ్య, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఎంపీపీ సుంకర సునీతకు తహసీల్దార్ కార్యాలయం నుంచి ఎటువంటి ఆహ్వానం అందలేదు. ఎంపీపీ తన కార్యాలయంలో అందుబాటులో ఉన్నా తహసీల్దార్ కార్యాలయాల నుంచి ఎలాంటి ఆహ్వానం లేదు. సంబంధిత అధికారులే కార్యక్రమాన్ని నిర్వహించడంపై ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు.

కురిచేడు: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జ్వాలా నరసింహం, పోలీసుస్టేషన్లో ఎస్సై ఎం దేవకుమార్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య పాల్గొన్నారు. వైఆర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పతాకావిష్కరణ అనంతరం ప్రధానోపాధ్యాయుడు రంగసాయిఅధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి మాట్లాడారు. పడమర నాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 అడుగుల భారీ జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎం జయకుమార్, సర్పంచ్ బి.మహేష్ ర్యాలీలో పాల్గొన్నారు.

తాళ్లూరు(ముండ్లమూరు): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. జాతీయ జెండాను ఎగురవేసి వందనం స్వీకరించారు. వెలుగువారిపాలెం పాఠశాలలో తల్లపురెడ్డి ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకరరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు గుర్తింపుకార్డులు, పాఠశాలకు రెండు ర్యాక్స్ బహూకరించారు. సర్పంచ్ ఎం కోటేశ్వరమ్మ బీరువా బహుకరించారు. వైస్ ఎంపీపీ ఎడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగార్జునరెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు కరిముల్లా, తహసీల్దార్ కేవీ ప్రసాద్, ఈఓఆర్డీ కేజీఎస్‌రాజు, సర్పంచ్ చార్లెస్ సర్జన్, ఎంపీటీసీ ప్రభుదాసు, ఏపీఓ మురళి, ఏఎస్‌ఐ మోహనరావు, ఎంఈఓ సుబ్బయ్య పాల్గొన్నారు.

దొనకొండ: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎం సువర్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బొరిగర్ల ఉషామురళి, ఎంపీడీఓ వి.వసంతరావునాయక్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌కుమారిదేవానంద్, కేజీబీవీలో పీఎంసీ చైర్మన్ పైడిపోగు నోవా, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై ఎం సైదుబాబు, రైల్వేస్టేషన్‌లో ఏఎస్సై క్రాంతికుమార్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. కేజీబీవీ పాఠశాలలో బాలికలు మువ్వన్నెల జెండాతో నృత్యాలు చేసి అందరినీ అబ్బుర పరిచారు. జెడ్పీటీసీ మురికిపూడి సుధాకర్, ఎంఈఓలు ఎన్.సాంబశివరావు, షేక్.అమీర్, కోఆప్షన్ సభ్యులు షేక్.గఫార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.


కొమరోలులో..


అర్ధవీడు: బహుమతులందిస్తున్న జెడ్పీటీసీ విజయ


సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న సబ్‌కలెక్టర్ సేథు మాధవన్


ముండ్లమూరులో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ సునీత


కురిచేడులో పతాకావిష్కరణ చేస్తున్న ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ


తాళ్లూరులో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎంపీపీ శ్రీనివాసరావు


దొనకొండలో జెండా ఎగురవేసిన తహసీల్దార్, ఎంపీపీ

మహనీయుల త్యాగం మరువలేనిది

మార్కాపురం: మహనీయుల త్యాగాలు మరువలేనివని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో, మెడికల్ కళాశాల ఆవరణలో, గాంధీపార్కులో జాతీయ జెండా ఎగురవేశారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర కార్యదర్శి మీర్జా షంషేర్ ఆలీబేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ, వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మేడా బద్రి, ఏఎంసీ చైర్మన్ గొలమారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే సబ్‌కలెక్టర్ కార్యాలయం, ప్రెస్‌క్లబ్‌లో సబ్‌కలెక్టర్ సేథుమాధవన్, ప్రైవేట్ కళాశాలల్లో యాజమాన్యాల నేతృత్వంలో జాతీయ జెండా ఎగురవేశారు.

మార్కాపురం టౌన్: స్థానిక మున్సిపల్ కార్యాలయం, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసన్, డీఈ సుభానీ తదితరులు పాల్గొన్నారు. జెడ్పీ బాలుర, బాలికోన్నత పాఠశాలలు, వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి.

మార్కాపురం రూరల్: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోరెడ్డి అరుణ చెంచిరెడ్డి, రూరల్ పోలీసుస్టేషన్‌లో ఎస్సై వెంకటేశ్వరనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎల్‌పీఓ సాయికుమార్, ఎంపీడీఓ నరసింహులు, ఎంఈఓ రాందాస్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. పెద్దనాగులవరం జెడ్పీ హైస్కూల్‌కు 2022–23 బ్యాచ్ విద్యార్థులు బీరువా అందజేశారు.

పొదిలి/పొదిలి రూరల్: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి వి.పల్లవి తిరంగా ఎగువేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ నాగప్రసాదరావు, ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జెండా ఆవిష్కరించారు. గీతాంజలి స్కూల్ విద్యార్థులు భారీ త్రివర్ణ పతాకంతో ప్రదర్శన నిర్వహించారు. ఎంపీడీఓ శ్రీకృష్ణ, ఏఓ జైన్‌లాబ్దిన్, విద్యుత్ ఏడీఈ కేసరి శ్రీనివాసులు, డాక్టర్ సుష్మ, డాక్టర్ మంచికల మణిశేఖర్, సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కొనకనమిట్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ ఏడుకొండలు, ఎంపీడీఓ శ్రీనివాసమూర్తి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసాద్, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్‌ఐ గోపాలకృష్ణ, ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యులు బాలయ్య, పృథ్వీరాజ్‌లు జెండా ఎగరవేశారు. పాఠశాలలు, గ్రామ సచివాలయల వద్ద ముఖ్య అతిథులు జెండా ఎగురవేసి స్వీట్లు పంచి పెట్టారు.

తర్లుపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ నరసింహులు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ అబ్దుల్‌హమీద్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ సుజాత, స్థానిక పోలీసుస్టేషన్‌లో ఎస్సై వేముల సుధాకర్ జెండా ఎగురవేశారు. గ్రామ సచివాలయాల్లో సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తర్లుపాడు జెడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం ఎం.సుధాకర్ ఆధ్వర్యంలో 300 అడుగుల జాతీయ పతాకంతో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జెడ్పీటీసీ వెన్నా ఇందిరా హనుమారెడ్డి పాల్గొన్నారు.


పొదిలి : తిరంగా ర్యాలీలో గీతాంజలి స్కూల్ విద్యార్థులు


పొదిలిలో జెండా ఆవిష్కరణలో తహసీల్దార్ అశోక్‌కుమార్‌రెడ్డి


పేరారెడ్డిపల్లిలో విద్యార్థుల వేషధారణలు


300 అడుగుల తిరంగాతో తర్లుపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థుల ర్యాలీ

టీటీడీ చైర్మన్ భూమనను కలిసిన మంత్రి సురేష్


టీటీడీ చైర్మన్‌ను సన్మానిస్తున్న మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: నూతనంగా నియమితులైన టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డిని తిరుపతిలోని ఆయన నివాసంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి చైర్మన్‌ను అభినందించి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మంత్రి వెంట యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ముస్లిం మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము్రి రాజా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ రాచగొర్ల సుశీల పిచ్చయ్య ఉన్నారు.




ఆస్పత్రిలో ప్రతిపాదనల గురించి చర్చిస్తున్న ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్

మన ఆసుపత్రి..మన అభివృద్ధి

దర్శి: మన ఆసుపత్రి అభివృద్ధి జరిగితే మన అభివృద్ధి జరిగినట్లేనని ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రిలో చిల్లచెట్లు తొలగించి మట్టి తోలి మంచి మొక్కలు నాటుతామన్నారు. ఆసుపత్రిని ఆహ్లాదంగా ఉండేలా ఆసుపత్రిని తీర్చిద్దుతామని చెప్పారు. అందుకు వైఎస్సార్ సీపీ నాయకులు కూడా తమ సహాయ సహకారాలు అందిస్తామని ముందుకు రావడంపై అభినందించారు. డీఈ కరీం, కమిషనర్ మహేష్‌లతో చర్చించి ప్రతిపాదనల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, కౌన్సిలర్‌లు వీసీ రెడ్డి, మేడగం మోహన్‌రెడ్డి, ఎంపీపీ సుధా అచ్చయ్య, సొసైటీ అధ్యక్షులుడు త్తినేని వెంకటేశ్వర్లు, సచివాలయ కన్వీనర్ ఎదురుకోటిరెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు దేవప్రసాద్, మాజీ సొసైటీ అధ్యక్షుడు పూసల చిన్నయ్య, నాయకులు పాల్గొన్నారు.